ఓం శాంతి - శివ బాబా యాద్ హై.

**28-11-13 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం**

## "మధురమైన పిల్లలూ - దేహాభిమానము రోదింపజేస్తుంది, దేహీ అభిమానులుగా అయినట్లయితే పురుషార్థము బాగుపడుతుంది, హృదయంలో సత్యత ఉంటుంది, బాబాను పూర్తిగా అనుసరించగల్గుతారు."

*ప్రశ్న:- ఏ పరిస్థితిలోనైనా లేక ఆపదలోనైనా స్థితి నిర్భయంగా లేక ఏకరసంగా ఎప్పుడు ఉండగలదు?*

***జవాబు:-*** *ఎప్పుడైతే డ్రామా జ్ఞానంపై పూర్తి నిశ్చయముంటుందో అప్పుడు స్థితి నిర్భయంగా లేక ఏకరసంగా ఉండగలదు. ఏ ఆపద అయినా మీముందుకు వస్తే, ఇది డ్రామాలో ఉంది అనే అంటారు. కల్పపూర్వము కూడా దీనిని దాటారు, ఇందులో భయపడే విషయమే లేదు, కాని పిల్లలు మహావీరులుగా అవ్వాలి. ఏ పిల్లలైతే బాబాకు పూర్తి సహాయకులుగా, సుపుత్రులుగా ఉంటారో, బాబా హృదయంపైకి ఎక్కి ఉంటారో అటువంటి పిల్లలే సదా స్థిరముగా ఉంటారు, స్థితి ఏకరసంగా ఉంటుంది.* 2

---

***గీతము:- ఓ దూరదేశ యాత్రికుడా... ఓం శాంతి.***

వినాశసమయంలో కొందరు మిగిలిపోతారు. రాముని సైన్యము లేక రావణుని సైన్యము రెండింటి నుండి కొందరు తప్పక మిగులుతారు. కావున రావణుని సైన్యము ఆర్తనాదాలు చేస్తారు. ఒకటేమో, మేము తోడుగా వెళ్ళలేదని మరియు చివరిలో ఎన్నో కష్టాలు కలుగుతున్నాయని, త్రాహి, త్రాహి అంటూ ఉంటారు. పిల్లలైన మీలో కూడా అనన్యులెవరైతే ఉంటారో వారే వినాశనాన్ని చూసేందుకు అర్హులుగా ఉంటారు, వారే ధైర్యవంతులుగా ఉంటారు. అంగదుడు స్థిరంగా ఉన్నాడు అని చెబుతారు కదా! వినాశనమును పిల్లలైన మీరు తప్ప ఇంకెవ్వరూ చూడలేరు. ఆప్రేషన్ జరిగే సమయంలో ఏ విధంగా కొందరు చూస్తూ నిలుచోలేరో అలా వినాశనములో త్రాహి, త్రాహి అంటూ ఉంటారు. వాటిని మీరు మీ ముందు చూస్తూ ఉంటారు, హాహాకారాలు జరుగుతూ ఉంటాయి. ఏ పిల్లలైతే అనన్యులో, బాబాకు సహాయకులైన సుపుత్రులో, వారు హృదయం పైకి ఎక్కి ఉన్నారు. హనుమంతుడు ఒక్కడే లేడు, అందరూ హనుమంతులు, మహావీరులే, వారందరి మాలా ఉంది. రుద్రాక్ష మాల ఉంటుంది కదా! రుద్ర భగవానుని మాల ఏదైతే ఉంటుందో దాని పేరే రుద్రమాల. రుద్రాక్ష అనే చాలా ఖరీదైన ఒక బీజము ఉంటుంది, రుద్రాక్షలలో కూడా నిజమైనవి మరియు కృత్రిమమైనవి కూడా ఉంటాయి. అదే మాల 100 రూపాయలకు దొరుకుతుంది, అలాగే 2 రూపాయలకు కూడా దొరుకుతుంది. ప్రతి వస్తువులోనూ అలా ఉంటుంది. బాబా వజ్రతుల్యంగా తయారుచేస్తారు, దానితో పోల్చిచూస్తే అన్నీ కృత్రిమమైనవే. సత్యమైన పరమాత్మ ముందు అన్నీ అసత్యమైనవే, పైసకు కొరకానివే. సూర్యుని ముందు అంధకారమెప్పుడూ దాగి ఉండజాలదు అన్న ఒక నానుడి ఉంది కదా! వీరు జ్ఞానసాగరుడు, వారి ముందు అజ్ఞానము ఎప్పుడూ దాగి ఉండజాలదు. మీకు సత్యమైన తండ్రి ద్వారా సత్యము లభిస్తుంది. సత్యమైన ఈశ్వరుడగు తండ్రిని గూర్చి మనుష్యులేదైతే చెబుతారో అదంతా అసత్యమేనని మీకు తెలుసు.

గీతాభగవానుడు శివుడే కాని దైవీగుణాలు గల దేవత అయిన శ్రీకృష్ణుడు కాదని ఇప్పుడు మీరు అర్థం చేయిస్తారు. ఇప్పుడు ఇది సంగమయుగము, మళ్ళీ సత్యయుగము తప్పకుండా వస్తుంది. శ్రీకృష్ణుని ఆత్మ ఇప్పుడు జ్ఞానము తీసుకుంటోంది, కాని మనుష్యులు తాను జ్ఞానమును ఇస్తున్నాడని భావిస్తున్నారు. ఎంత తేడా ఏర్పడింది! వారు తండ్రి, తాను పిల్లవాడు. తండ్రిని పూర్తిగా గుప్తం చేసేశారు మరియు పిల్లల పేరును వ్రాసేశారు. ముందు ముందు చివరికి సత్యము వెలువడుతుంది, మొట్టమొదటి ముఖ్యమైన విషయమే ఇది. సర్వవ్యాపిగా ఎందుకు భావించారు? ఎందుకంటే గీతలో కృష్ణుని పేరును

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై.



వేసేశారు. ఈ విషయాలను గూర్చిమీకే తెలుసు. శ్రీకృష్ణుడు, దేవీదేవతల ఆత్మలు 84 జన్మలను పూర్తిగా తీసుకున్నారు. ఆత్మ, పరమాత్మ ఎంతోకాలము వేరుగా ఉన్నారు, అని కూడా గానం చేస్తారు. మనమే అందరికన్నాముందు దూరమయ్యాము, మిగిలిన ఆత్మలందరూ బాబాతోపాటు అక్కడ ఉంటారు, దీని అర్థమును ఎవరూ తెలుసుకోరు. మీలో కూడా ఏ ఒక్కరో యథార్థరీతిగా అర్థం చేయించగలరు. దేహాభిమానమే ఎంతగానో రోదింపజేస్తుంది. దేహీఅభిమానులే సరిగ్గా పురుషార్థం చేస్తారు, కావున ధారణ కూడా బాగా జరగగలదు. కావుననే బాబాను అనుసరించండి అని అంటారు. బాబా కర్మలోకి కూడా వస్తారు, ఇరువురూ తండ్రులే. ఈ విధంగా ఏ తండ్రి చెబుతున్నారో మీకు తెలియదు, ఎందుకంటే బాప్‌దాదాలిరువురూ ఈ శరీరంలో ఉన్నారు. ఏ కర్మలోకైతే వస్తారో దానిని అనుసరించడం జరుగుతుంది. పిల్లలూ, దేహీఅభిమానులుగా అవ్వండి అని బాబా అంటారు. చాలా మంచి పిల్లలు కూడా దేహాభిమానంలో ఉన్నారు, ఎందుకంటే బాబాను స్మృతి చేయరు. ఎవరైతే యోగులుగా ఉండరో వారు ధారణను చేయలేరు, ఇక్కడైతే సత్యత కావాలి, బాబాను పూర్తిగా అనుసరించాలి. మీరు ఏదైతే వింటారో దానిని ధారణ చేసి అర్థం చేయిస్తూ ఉండండి, నిర్భయులుగా ఉండాలి, డ్రామాపై నిల్చోవాలి. ఏవైనా ఆపదలు మొదలైనవి వస్తే ఇవన్నీడ్రామాలో ఉన్నాయి అని భావిస్తారు. కష్టాలనైతే దాటారు కదా! మీరంతా మహావీరులు కదా! మీ పేరు ప్రసిద్ధమై ఉంది. 8 మంది చాలా మంచి మహావీరులు, 108 మంది వారికన్నాకాస్త తక్కువ, 16,000 మంది వారికన్నా తక్కువ, తప్పకుండా తయారవ్వాలి. ఈ రాజ్యాధికారం కల్పపూర్వం కూడా స్థాపన అయింది, అది మళ్ళీ స్థాపన అవ్వనున్నది. చాలామంది సంశయంలోకి వచ్చి వదిలేస్తారు కూడా. నిశ్చయమున్నట్లయితే ఇటువంటి తండ్రిని వదిలివెళ్ళరు. బలవంతంగా జ్ఞానామృతాన్ని తాగించినా తాగరు, చిన్నపిల్లలు ఉంటారు కదా! బాబా జ్ఞానమనే పాలను తాగించినా తాగరు, పూర్తిగా మోహం తిప్పేసుకుంటారు, దాంతో పూర్తిగా పనికిరానివారిగా అయిపోతారు. నాకు మాతాపితల నుండి ఏమీ అక్కరలేదు, నేను శ్రీమతంపై నడవలేను అని అంటారు, మరి శ్రేష్ఠముగా ఎలా అవుతారు. ఇది భగవంతుని శ్రీమతమే. నిరాకార జ్ఞానసాగరుడైన పతితపావనుడగు భగవంతుడైన శివాచార్య ఉవాచ - మాత స్వర్గద్వారము, అన్నస్లోగన్‌ను కూడా వ్రాసి ఉంచాలి. అర్థం చేయించేందుకు బుద్ధిలోకి పాయింట్లు వస్తూ ఉండాలి. విద్యార్థులందరూ తప్పకుండా నెంబరువారీగా ఉంటారు. డ్రామాలో తమ తమ పాత్రలను అభినయిస్తున్నారు. దుఃఖంలో మనము వారిని స్మృతి చేస్తాము. బాబా దూరదేశంలో ఉంటారు. ఆత్మలమైన మనము వారిని స్మృతి చేస్తాము. దుఃఖంలో అందరూ స్మరిస్తారు, సుఖములో ఒక్కరు కూడా స్మృతి చేయరు. ఇప్పుడు ఇది దుఃఖపు ప్రపంచము కదా! ఇది అర్థం చేయించడం చాలా సహజము. మొట్టమొదట తండ్రి స్వర్గస్థాపన చేస్తారు అని అర్థం చేయించాలి. మరి మనకు స్వర్గ రాజ్యాధికారము ఎందుకు లభించకూడదు? అందరూ వారసత్వాన్నిపొందరు అని కూడా తెలుసు. అందరూ స్వర్గంలోకి వచ్చేసినట్లయితే ఇక నరకమనేదే ఉండదు, వృద్ధి ఎలా జరుగుతుంది.

భారతదేశము అవినాశీ ఖండము అనగా అవినాశి తండ్రి జన్మస్థానము అని కూడా గాయనము చేయబడ్డది. భారతదేశమే స్వర్గంగా ఉండేది, మనము 5,000 సంవత్సరాల క్రితము స్వర్గము ఉండేది అని సంతోషంగా చెబుతాము. తప్పకుండా స్వర్గాధిపతుల చిత్రమైతే ఉంది కదా! క్రీస్తుకు 3,000 సంవత్సరాలకు పూర్వం భారతదేశం స్వర్గంగా ఉండేదని అంటారు. తప్పకుండా భారతదేశంలోనే సూర్యవంశీయులు, చంద్రవంశీయులు ఉండేవారు, చిత్రాలు కూడా వారివే. ఇవి ఎంత సహజము! బుద్ధిలో ఈ జ్ఞానము తిరుగుతూ ఉంటుంది. బాబా ఆత్మలో ఈ జ్ఞానము ఉంది, కావున ఆత్మలైన మనచేత కూడా ధారణ చేయించారు. తాను జ్ఞానసాగరుడు, ఈ ప్రజాపిత బ్రహ్మ ద్వారా రాజయోగాన్ని నేర్పిస్తాను అని అంటారు, దాని ద్వారా వారు రాజాధిరాజులుగా అయిపోతారు, మళ్ళీ ఈ జ్ఞానము ప్రాయలోపమైపోతుంది, ఇప్పుడు మీకు మళ్ళీ జ్ఞానము లభిస్తోంది. కావున పిల్లలైన మీరు ఇప్పుడు

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై.

* ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *



ఛాలెంజ్ చేయాలి, ఇందులో చాలా మంచి ఫస్ట్‌క్లాసయిన బుద్ధి కావాలి.

బాబా తమ వద్ద ఎప్పుడూ ఉన్నతమైన వస్తువులను ఉంచుకోరు, ఇన్ని ఇళ్ళు మొదలైనవాటిని తయారుచేశారు, వాటిని కూడా పిల్లలు ఉండేందుకే తయారుచేయడం జరిగింది. లేకపోతే పిల్లలు వచ్చి ఎక్కడ ఉంటారు? ఏదో ఒక రోజు అన్ని ఇళ్ళూ మనచేతికి వస్తాయి. భగవంతుని ద్వారము ముందు భక్తుల గుంపు అయితే రావలసిందే కదా! వారైతే ఎంతోమందిని భగవంతులుగా చేసేశారు. వాస్తవానికి భగవంతుడు వీరే కదా! ఎంత గుంపు ఉంటుందో మీరు అర్థం చేసుకోగలరు. ప్రపంచంలోనైతే ఎంతో అంధశ్రద్ధ ఉంది. మేళాలు జరిగినప్పుడు ఎంతగా రద్దీ ఉంటుంది! అప్పుడప్పుడూ పరస్పరం పోట్లాడుకుంటారు, ఆ తొక్కిసలాటలో ఎందరో మరణిస్తారు, ఎంతో నష్టము వాటిల్లుతుంది. ఈ స్వదర్శనచక్రము చాలా బాగుంది. స్లోగన్‌లను కూడా తప్పకుండా వ్రాయాలి. చివరిలో మాతల ముందు అందరూ తలవంచాలి. శక్తుల చిత్రాలను ఆ విధంగా తయారుచేస్తారు. బాబా పిల్లల కొరకు జ్ఞాన అస్త్రాలను తయారుచేయిస్తారు, నిరూపించండి అని చెబుతారు. అది సహజము. భక్తులు భగవంతుడిని తల్చుకుంటారు. సాధువులు భగవంతుడిని కలుసుకునేందుకు సాధన చేస్తారు. భగవంతుడిని తండ్రి అని అంటారు. తప్పకుండా మనము వారి సంతానము. సోదర భావము అని అంటారు కదా! చైనీయులు, హిందువులు సోదరీ సోదరులు అని అంటారు. కావున తండ్రి ఒక్కరే కదా! దైహిక రూపంలో మళ్ళీ సోదరీ సోదరులైపోతారు, వికారీ దృష్టి ఉండజాలదు, పవిత్రంగా ఉండేందుకు ఇది యుక్తి. కామము మహాశత్రువు అని బాబా కూడా అంటారు. కాని ఎవరైనా దీన్ని అర్థం చేసుకోవాలి కదా! ముఖ్యమైన విషయం ఒక్కటే, భగవంతుడు అందరికీ తండ్రి. తండ్రి స్వర్గస్థాపనను చేస్తారు, కావున తప్పకుండా తండ్రి నుండి వారసత్వం లభించాలి. వారసత్వము ఉండేది, ఇప్పుడు పోగొట్టుకున్నారు, ఇది సుఖదుఃఖాల ఆట, దీనిని బాగా అర్థం చేయించాలి. అచ్ఛా!

మధురాతిమధురమైన ఆత్మిక పిల్లలకు మాత పిత బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

***ధారణ కొరకు ముఖ్య సారము :-***

*1. సత్యతతో ధారణ చేసి బాబా చేసే ప్రతి కర్మలను అనుసరించాలి. జ్ఞానామృతాన్ని తాగాలి మరియు తాగించాలి, నిర్భయులుగా అవ్వాలి.*

*2. మనము భగవంతుని పిల్లలము, పరస్పరం సోదరీ సోదరులము అన్న ఈ స్మృతి ద్వారా మీ దృష్టిని, వృత్తిని పవిత్రంగా తయారుచేసుకోవాలి.*

**వరదానము - దివ్యబుద్ధి వరదానము ద్వారా తమ రిజిస్టరును మచ్చలేనిదిగా చేసుకునే కర్మల గతిజ్ఞాతా భవ.**

బ్రాహ్మణ జన్మ తీసుకోవటంతోనే పిల్లలైన ప్రతి ఒక్కరికీ దివ్య బుద్ధి వరదానము లభిస్తుంది. ఈ దివ్య బుద్ధిపైన ఎటువంటి సమస్య, సాంగత్యము లేక మన్మతముల ప్రభావము పడనట్లయితే రిజిస్టరు మచ్చలేనిదిగా ఉండగలదు. కానీ ఒకవేళ సరైన సమయములో దివ్యబుద్ధి పనిచేయనట్లైతే రిజిస్టరులో మచ్చ పడుతుంది, కావుననే కర్మల గతి అతి గుహ్యమైనది అని అంటారు. ప్రపంచములోని వారు ప్రతి అడుగులో కర్మలను నిందించుకుంటూ ఉంటారు, కానీ కర్మల గతి జ్ఞాతలగు పిల్లలైన మీరు ఎప్పుడూ కర్మలను నిందించుకోజాలరు. మీరైతే అహో నా శ్రేష్ఠ కర్మలు అని అంటారు.

**స్లోగన్ - పవిత్రత యొక్క నిగూఢ ధారణతోనే అతీంద్రియ సుఖానుభూతి కలుగుతుంది.**

* ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. ✻ ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *